529) మధ్యమావతి

ప॥ ఆ మాట మీ రెరగ రాతడె కాని। తామసించినాడ నుండె తనకేలె వెఱపు।

చ॥ విచ్చేయమనవె విభుని నిక్కడికె। యిచ్చటనె విన్నవించే నేమి గల్లాను।

*****************************************************************************************



*****************************************************************************************

ముచ్చట దీరదు తన మొగము చూచినదాకా। తచ్చివేసి నేనుండగ తనకేలె వెఱపు॥

చ॥ తప్పక చూడు మనవె తానిట్టె నా దిక్కు। యిప్పుడె మంచిది సేసే నేమి గల్లాను।
దప్పివోదు నేడు నాకు తనతో మాటలాడుదాకా। తప్పులెల్ల వొప్పులయ్యా తనకేలె వెఱపు॥

చ॥ తలచుకొమ్మనవలె తనపొందు నాపొందు। యెలమి గాగట దీర్చేనేమి గల్లాను।
అలమె శ్రీవేంకటేశు డందుకే మెచ్చినదాకా। తలవంచుకున్నాడు తనకేలె వెఱపు॥